ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

బాలల సంక్షేమము, సంస్కారణల సేవలు మరియు వీధి బాలల సంక్షేమ శాఖ

## విభిన్న ప్రతిభావంతులైన పిల్లల కొరకు జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 లో మరియు మిషన్ వాత్సల్య స్కీమ్ నందు ఉన్నటువంటి పథకాలు

జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 / సవరించబడిన చట్టం 2021 మరియు జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) నిబంధనలు 2016 / సవరించబడిన నిబంధనలు 2022 ప్రకారం 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల'కు మరియు 'చట్టంతో విభేదించబడిన పిల్లల' కు రక్షణ, సంరక్షణ, అభివృద్ధి, పునరావాసం కొరకు చర్యలు తీసుకోబడతాయి.

**రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లలు:**

7. 'రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లలు' అనగా జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 లోని సెక్షన్ 2 (14) లో నిర్వచించబడిన బాలలు.

**ఈ చట్టం పరిధిలోకి వచ్చే విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు:**

7. ఈ చట్టంలోని సెక్షన్ 2 (14) లో విభిన్న ప్రతిభావంతులైన పిల్లల కేటగిరీలను కొంతవరకు కలపడం జరిగినది. వారు ఎవరంటే — మానసిక అనారోగ్యం లేదా మానసికంగా లేదా శారీరకంగా బాధ పడుతున్నవారు లేదా దీర్ఘ కాలిక లేదా నయం చేయలేని జబ్బులతో బాధ పడుతూ చూసుకోవడానికి ఎవరూ లేని పిల్లలు లేదా తల్లితండ్రులు కానీ సంరక్షకులు ఉన్నప్పటికీ ఇలాంటి పిల్లల పట్ల శ్రద్ధ వహించడానికి ఆశక్తులైన వారి పిల్లలు — ఇలాంటి వారు జువెనైల్ జస్టిస్ బోర్డు చేత గాని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చేత గాని ఆ విధంగా నిర్ధారింపబడిన పిమ్మట 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల' కేటగిరి లోకి కలపడం జరిగినది.

**ఈ చట్టం ప్రకారం పిల్లలకు అందిస్తున్న 'సంస్థాగత' (institutional) మరియు 'సంస్థాగతేతర' (non institutional services) సేవలు:**

7. ఈ చట్టం క్రింద విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు లేనప్పటికీ, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ, విద్యా శాఖ, సమగ్ర శిక్ష, పంచాయత్ రాజ్ లాంటి వివిధ శాఖల సమన్వయంతో అటువంటి పిల్లలకు తగిన ప్రత్యేక సేవలు అందించబడతాయి.
8. ఈ చట్టం క్రింద విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ప్రత్యేక పథకాలు లేనప్పటికీ, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 / 2021 'రక్షణ, సంరక్షణ అవసరమైన' మరియు 'చట్టంతో సంఘర్షితులైన' పిల్లలలో విభిన్న ప్రతిభావంతులైన పిల్లలు ఉంటే, చట్టం పరిధిలో ఉండే సేవలు అందించబడతాయి.

A. **సంస్థాగత సేవలు / బాలల సంరక్షణ కేంద్రాలు:**

‘రక్షణ, సంరక్షణ అవసరమైన’ పిల్లల కొరకు బాల సదనాలు, ఓపెన్ షెల్టర్లు, ప్రత్యేక దత్తత ఏజెన్సీలు; ‘చట్టంతో సంఘర్షితులైన’ పిల్లల కొరకు పరిశీలన గృహాలు, ప్రత్యేక గృహాలు, ప్లేస్ ఆఫ్ సేఫ్టీలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ లు మంజూరు చేస్తుంది. కొన్ని స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఓపెన్ షెల్టర్ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్య స్కీమ్ క్రింద ఆర్థిక సహాయం అందజేస్తాయి. మహిళా శిశు సంక్షేమ శాఖచే అమలాపురం, ఆకివీడు, చిత్తూరు, సూళ్లూరుపేట మరియు కొండాయపల్లి లలో నడుపబడుచున్న బాలికల సదనాలను ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కొరకు రాష్ట్రప్రభుత్వం కేటాయించింది.

B. <u>సంస్థాగతేతర సేవలు:</u>

‘రక్షణ, సంరక్షణ అవసరమైన’ మరియు ‘చట్టంతో సంఘర్షితులైన’ పిల్లల కొరకు మరియు ఈ కేటగిరిలోకి వచ్చే విభిన్న ప్రతిభావంతులైన పిల్లల కొరకు మిషన్ వాత్సల్య మరియు జువెనైల్ జస్టిస్ చట్టంలో ఉన్నటువంటి పథకాలు:

7. మిషన్ వాత్సల్య స్కీమ్ మరియు జువెనైల్ జస్టిస్ చట్టం విభిన్న ప్రతిభావంతులైన పిల్లలకు ప్రత్యేకించి ఎటువంటి ఏర్పాట్లు చేయనప్పటికీ, అటువంటి పిల్లలను ‘రక్షణ, సంరక్షణ అవసరమైన’ పిల్లల క్రింద పరిగణించి ఈ చట్టం లేదా స్కీమ్ క్రింద ఉండే లబ్ధిని చేకూర్చవచ్చు.
8. సంస్థాగతేతర సేవల క్రింద ఈ చట్ట పరిధిలోకి లేదా ఈ స్కీమ్ పరిధిలోకి వచ్చే పిల్లల కొరకు స్పాన్సర్ షిప్, ఫోస్టర్ కేర్, గ్రూప్ ఫోస్టర్ కేర్, దత్తత, ఆఫ్టర్ కేర్ లాంటి సేవలు ఉన్నాయి.

- <u>స్పాన్సర్షిప్(ప్రివెన్టివ్ స్పాన్సర్షిప్ మరియు రెహాబిలిటేటివ్ స్పాన్సర్షిప్):</u>స్పాన్సర్షిప్ అనేది ఈ చట్ట పరిధిలోకి వచ్చే దుర్బలమైన పిల్లల పోషక మరియు ఆరోగ్య అవశాలను తీర్చడానికి వారి కుటుంబాలకు ఇచ్చే ఒక ఆసరా (జువెనైల్ జస్టిస్ చట్టం 2015 లోని సెక్షన్ 2 (58) ప్రకారం).
- <u>ఫోస్టర్ కేర్:</u> కొంతమంది పిల్లల సంరక్షణ మరియు పునరావాస బాధ్యతను ఆ పిల్లలతో ఎటువంటి సంబంధం లేదా బాంధవ్యం లేని కుటుంబాలకు ఇవ్వడం జరుగుతుంది. అటువంటి పెంపుడు తల్లితండ్రులకు (ఫోస్టర్ పేరెంట్స్) కు ఆ పిల్లల పెంపకానికి అర్థక సహాయం అందజేయడం జరుగుతుంది.
- <u>దత్తత:</u>కుటుంబాలు లేని పిల్లల కొరకు కుటుంబాలు ఏర్పాటు చేయడం ఈ దత్తత కార్యక్రమం యొక్క ఉద్దేశం. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చేత చట్టబద్ధంగా దత్తత ఇవ్వడానికి ఎటువంటి అడ్డంకులు లేవని నిర్ధారించబడిన పిల్లలను ప్రత్యేక దత్తత ఏజెన్సీ (Specialized Adoption Agencies) చట్ట బద్ధంగా దత్తత ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేస్తుంది.
- <u>ఆఫ్టర్ కేర్:</u> బాలల సంరక్షణ కేంద్రాల్లో వుంటూ, 18 సంవత్సరాలు నిండిన తరువాత తీసుకెళ్లడానికి ఎవరూ లేని పిల్లల పునరావాసం మరియు సామాజిక పునరేకీకరణ కొరకు, వారికి 21 సంవత్సరాలు వచ్చేంతవరకు మిషన్ వాత్సల్య పథకం క్రింద ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. ఈ సహాయం కొన్ని ప్రత్యేక సందర్భాలలో సదరు అబ్బాయికి, అమ్మాయికి 23 సంవత్సరాలు వచ్చేంతవరకు అందజేయవచ్చు.

* * *

**M Venu Gopal Reddy Ias**
**DIRECTOR (FAC)**

Digitally Signed by M VENU GOPAL REDDY IAS
Date: 18-11-2024 17:12:41
Reason: Approved